# బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు..



రాజంపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భారీ సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు



రాజంపేట్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- రాజంపేట, పెద్దాయిపల్లిలో విస్తృత ప్రచారం

రాజంపేట్, నవంబర్ 24 : రైతులకు 3 గంటల కంరెట్ సరిపోతుందని కాంగ్రెస్ అనడం సిగ్గుచేటని, గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని రాజంపేట మండల కేంద్రం తోపాటు పెద్దాయిపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆడపడుచులు బోనాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రాజంపేట, పెద్దాయిపల్లి గ్రామాల్లో మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నర ఏండ్లలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రోడ్లు, వంతెనలు, గ్రామాల్లో ట్రాక్ట ర్లు, వైకుంఠధామాలు, ప్రకృతి వనంలాంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వృద్ధులు, మహిళలు, రైతులు, యువకులను కలిసి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కొట్లాడి సాదించుకున్న తెలంగాణను ఆగం చేసుకోవద్దని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్కాజి బల్వంతరావు, ఎన్నికల సమన్వయ సమితి సభ్యుడు నల్లవెల్లి అశోక్, నాయకులు జూకంటి మోహన్‌రెడ్డి, బల్ల ఆంజనేయులు, వైస్ ఎంపీపీ సావిత్రి, సర్పంచులు సౌమ్యానాగరాజు, మైలారం శివలక్ష్మి సిద్ధరాములు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చింతల పెద్ద స్వామి, ఈర్ల నర్సింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మంత్రి కేటీఆర్ రాక

## ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి

భిక్కనూరు, నవంబర్ 24 : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ భిక్కనూరుకు శనివారం రానున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని మైదానాన్ని హెలిప్యాడ్ కోసం ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. భిక్కనూరులో ప్రచారంలో భాగాంగా మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించి అనంతరం భిక్కనూరు చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తునికి వేణు, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిష్టాగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాంచంద్రం, విండో చైర్మన్లు భూమయ్య, భూంరెడ్డి, రాజాగౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## సేవాలాల్‌ను అవమానించిన

# రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

రాజంపేట్, నవంబర్ 24 : నారాయణఖేడ్‌లో ఇటీవల నిర్వహించిన కాంగ్రెస్ సభలో ఓ అభిమాని రేవంత్‌రెడ్డికి బంజారాల కులదైవం సేవాలాల్ మహరాజ్ ఫొటోను గిఫ్ట్‌గా ఇస్తుండగా నెట్టి వేశారు. అలాగే నల్లగొండ సభలో ఎస్టీలకు 30 సీట్లు కేటాయించాలని అడిగితే లంబడోల్లకు గుడుంబా పోస్తే చాలని అవమానకరంగా మాట్లాడాడని నిరసిస్తూ బంజారాలు రాజంపేట మండలం కొండాపూర్ బస్టాండులో శుక్రవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డి బంజారాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలరాం నాయక్, జయరాం నాయక్, సుభాష్, సేవ్యా, తండా పెద్దలు పాల్గొన్నారు



కొండాపూర్‌లో ధర్నా చేస్తున్న బంజారాలు

## బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి/భిక్కనూరు, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని బీజేపీ అధికార ప్రతినిధి భాను, అడ్లూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. అడ్లూర్ గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మగౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాండ్ల కిషన్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొల్ల సాయిలు, కార్యవర్గ సభ్యులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి కామారెడ్డిలోని చాలా మంది పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ సమక్షంలో..**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్న లింగాపూర్‌లోని సుమారు 50 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యాదవ సంఘం సభ్యులు..**

భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చేందిన యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అర్కాల ప్రభాకర్ యాదవ్, సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ సాయిరెడ్డి, విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు వాసు యాదవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజయ్య, విండో మాజీ చైర్మన్ నర్సారెడ్డి, రత్నం,ప్రభాకర్, నరేందర్ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి

# అభివృద్ధి చేసిన నాయకుడికి పట్టం కడదాం..

రుద్రూర్, నవంబర్ 24 : నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లి గ్రామంలో మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి సురేందర్‌రెడ్డి శుక్రవారం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని గెలిపించాలని ప్రతి ఓటరును కోరారు. సుమారు 300 మంది కార్యకర్తలతో గ్రామంలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పోచారానికి పట్టం కట్టాలని కోరారు. జడ్పీటీసీ గంగారాం, ఎంపీపీ సుజాత, సర్పంచులు పుష్పలత, గంగామణి, రోజా, భాగ్య, పార్టీ గ్రామాధ్యక్షుడు మోహన్, కార్యదర్శి బాలరాజు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సంగయ్య, సీనియర్ నాయకులు డా.మల్లేష్, గంగాదర్, మక్కయ్య, రాజయ్య, కుర్మ రాజు, గోపి తదితరులు ఉన్నారు.



కోనాపూర్‌లో ప్రచారం చేస్తున్న సుభాష్‌రెడ్డి





కామారెడ్డి పట్టణం, గజ్యానాయక్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జోరుగా సాగుతున్న ప్రచారం

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి బీబీపేట్ మండలంలో సీఎం కేసీఆర్ తరపున ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి పట్టణం, కామారెడ్డి రూరల్, మాచారెడ్డి, దోమకొండ, భిక్కనూరు, రాజంపేట్, బీబీపేట్ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 24